జనవరి 15, 2005

**ఆర్‌బిఐ/2004-05/347**

నెం. సిఓడిటి 13.01.299/హెచ్ 6284-6313/2004-05

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అండ్ అసోసియేట్ బ్యాంకులు

అండ్ 17 నేషనలైజ్డ్ బ్యాంకుల

ఛైర్మన్/ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌లకు

ఐసిఐసిఐ / డిబిఐ/హెచ్‌డిఎఫ్‌సి/యుటిఐ బ్యాంక్ లి.,

స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.ల

మేనేజింగ్ డైరెక్టర్‌లకు

ఆర్యా,

**రిలీఫ్/సేవింగ్స్ బాండ్ల పథకాలు - పరిపక్వ బాండ్లకు డ్రాఫ్ట్ మరియు పేమెంట్ ఆర్డర్‌ల జారీ**

పై బాండ్లు కలిగియున్న సంయుక్తదార్ల నుంచి ఎన్నో సూచనలు మాకు వస్తున్నాయి. ప్రస్తుతం జరుపుతున్నట్లుగా బాండ్లు సంయుక్తంగా ఉన్నప్పుడు పెట్టుబడిదార్ల ఇరువురి పేరిట పరిపక్వ మొత్తాలను చెల్లిస్తున్నట్లుగా కాకుండా ఒకరిపేరిట చెల్లింపులు జరపాలన్నది సూచన. ఈ విషయం పరిశీలించింది. ఇండియన్ కాంట్రాక్ట్ చట్టం, 1872 లో సెక్షన్ 45 ప్రకారం సంయుక్త పెట్టుబడిదార్ల హక్కులను గమనించాలని కోరుతున్నాం. దాని ప్రకారం వ్యతిరేకాభిప్రాయం ప్రకటించాల్సి ఉంటుంది. సంయుక్తదార్ల అటర్నీ అధికారం సంయుక్త దార్ల సంతకం ద్వారా అభిప్రాయం వెలువడుతుంది. పరిపక్వ మొత్తాలను సంయుక్తదార్లలో ఒకరికి చెల్లించడం అనేది అభ్యంతరం కాదు. అయితే మిగిలిన సంయుక్తదార్లు ఒకరికి అటార్నీ అధికారం నిర్ణీత రూపంలో సంయుక్త అటార్నీ అధికారంగా అప్పగించి ఉండాలి. అప్పుడే సదరు సంయుక్త దారుపేరిట చెల్లింపు ఉత్తర్వు జారీ చేయాలి.

2. పై విషయాల్ని దృష్టిలో ఉంచుకొని మెరుగయిన వినియోగదారుసేవ అందించడానికి గాను పరిపక్వ మొత్తాలను, సంయుక్తదార్లలో ఒకరికి చెల్లించాలని నిర్ణయించబడింది. అయితే మిగిలిన సభ్యులందరూ అటార్నీ అధికారం తమలో ఎవరో ఒకరికి దత్తం చేయాలి. (జత చేసిన ప్రొఫార్మాలో). వడ్డీ వారంట్లను మటుకు సంయుక్త దార్లలో మొదటివారి పేరిట సంయుక్త దార్ల అటార్నీ అధికారానికి లోబడి జారీ చేయడం జరుగుతుంది. (సిఎఫ్‌నెం. సిఓడిటి 13.01.201/1488/2000-01 తే. 20.9.2000).

3. కాబట్టి మీరు పరిపక్వ మొత్తానికి చెల్లింపు ఉత్తర్వును అభ్యర్థన మేరకు సంయుక్త దార్లలో ఒకరిపేరిట (అటార్నీ అధికారం కలిగిన వారికి) జారీ చేయవచ్చు.

4. ఈ పథకం అమలు చేసుకున్న అధికృత శాఖలకు తగిన సూచనలు జారీ చేయండి.

5. దయచేసి అందినట్లు తెలపండి.

మీ విధేయుడు

**(డి.రాజగోపాలరావు)**

డిప్యూటీ జనరల్ మేనేజర్